# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 10 డిసెంబర్ 2023 7 పేజీలు


## మహాలక్ష్మి పథకంతో ఆర్.టి.సి. బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం


● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2 లో

## మహిళలకు ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణం ప్రారంభం

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్






**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణం రెండు గ్యారెంటీల అమలు కార్యక్రమాన్ని శనివారం ప్రవేశపెట్టిన సందర్భంగా జిల్లాలోని ఏరియా ఆసుపత్రిలో ప్రారంభిస్తున్న జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ,ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దన్ రాజ్, ఆర్టీసీ డిఎం , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్.టి.సి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణ

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



2 లో

## ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ముధోల్ ఎమ్మెల్యే

**ముధోల్,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం గన్ పార్క్ లోని అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి వెళ్లగా అక్బరుద్దీన్ ఓవైసీని పోడియం స్పీకర్ గా నియమించడంపై నిరసన తెలియజేస్తూ బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుండి బయటకు వెళ్లిపోయారు.



## బెదిరింపులకు పాల్పడితే ఉరుకునేదిలేదు

-మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



**నిర్మల్ ,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్:**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిసిన పార్టీవారు బి ఆర్ ఎస్ నాయకులను,కార్యకర్తలు ను బెదిరిస్తే ఉరుకోబోమని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శనివారం తన నివాసం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచామని విర్రవీగుతూ హంకారంతో బి ఆర్ ఎస్ కార్యకర్తలు ను బెదిరిస్తున్నారని అన్నారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు.కాంగ్రెస్ కు 64 సీట్లు వస్తే, బి ఆర్ ఎస్ కు 39 సీట్లు వచ్చాయని,అట్లె బిజెపికి 8సీట్లు,ఎం ఐ ఎం కు7,సిపి ఐ కు 1సిటు ప్రజాతీర్పు ఇచ్చారని గుర్తు చేశారు.ప్రజలే దేవుళ్ళు ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు.మేము అభివృద్ధి చేసి ఓట్లు ప్రజలను అధిగమని,ఇతర పార్టీలవారు అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని గెలిచారని అన్నారు.ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటలు చేస్తామని అన్నారు.ముందు ముందు పంచాయతీ ఎన్నికలు,మున్సిపాలిటీ ఎన్నికలు,పార్లమెంట్ ఎన్నికలు రబోతున్నాయని అందుకు మేము సన్నద్ధంగా ఉన్నామని, ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతామన్నారు. 5సంవత్సరాలు ప్రజల కష్టా,నష్టాలలో పాలు పంచుకుంటూ ప్రజల తోనే ఉంటామన్నారు.ఈ కార్యక్రంలో మున్సిపల్ చైర్మన్ గంర్రత్ ఈశ్వర్,డాక్టర్ సుభాష్ రావు,బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య



# మహాలక్ష్మి పథకంలో ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

**★జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి. ఎస్. ఆర్. టి. సి.) బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య, ఆర్.టి.సి. మంచిర్యాల డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తో కలిసి మహాలక్ష్మి పథకం స్మార్ట్ కార్డులను మహిళలకు అందజేసి, బస్సును ప్రారంభించి మంచిర్యాల నుండి సి. సి. సి. వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందని, మహిళలు మహాలక్ష్మి స్మార్ట్ కార్డు పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహాలక్ష్మి కార్డు కలిగిన బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్యతో కలిసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరుగుతుందని, అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రులలో తక్షణమే అమలు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పథకం అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం

### కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్,డిసెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్:**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ చేయూత పథకాలు నేటి నుండి అమలవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్.టి.సి బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచే పథకాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం 10 లక్షల పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమ బస్ లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్‌లలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కోసం ఫోటో గుర్తింపు కార్డు ఆధారంగా జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని, ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని అన్నారు.ప్రతి మహిళా ఆర్టీసి బస్సులో ప్రయాణించాలని సూచించారు. ఆరోగ్య శ్రీ పథకం 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా కలెక్టర్ కోరారు. అనంతరం బస్సులో విద్యార్థులు, మహిళలతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి మావల చౌరస్తా, తిరిగి కలెక్టర్ చౌక్ నుండి ఆసుపత్రి వరకు కలెక్టర్ ప్రయాణం చేశారు. ప్రయాణ సమయంలో కలెక్టర్ తో పాటు ప్రయాణిస్తున్న మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు జీరో చార్టీ టికెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా విద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాథోడ్ నరేందర్, ఆర్.టి.ఓ శ్రీనివాస్, డి.ఈ.ఓ ప్రణీత, డిఎస్పీ ఉమేందర్, ఆర్.టి.సి ఆర్.ఎం సోలెమాన్, డి.ఎం కల్పన, మున్సిపల్ కమిషనర్ శైలజ, జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య, ఆర్.టి.సి సిబ్బంది,విద్యార్థులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రదాత సోనియమ్మ జన్మ దిన వేడుకలు

## ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**ఖానాపూర్ డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్‌లోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద శనివారం తెలంగాణ ప్రదాత సోనియమ్మ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా జరిపారు.టపాకాయలు పేల్చి,కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం సిద్దించిన తరువాత మొదటి సారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు .సోనియమ్మ జన్మ దినం సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలో ఒకటైన మహిళలకుఉచితబస్సుప్రయాణంఈరోజునుండి ప్రారంభమవుతుంది అన్నారు.అన్ని హామీలను అమలు చేస్తామని, ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వం ఎర్పడిందనడానికి నిన్న ప్రజా భవన్ లోముఖ్యమంత్రినిర్వహించిన ప్రజా దర్బార్ నిదర్శనమన్నారు.అలాగే ఖానాపూర్ మ్మెల్యే గా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన వెడ్మ బొజ్జు పటేల్‌కు ఖానాపూర్ కాంగ్రెస్ కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అంతరం కాంగ్రెస్ నాయకులందరూ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పండ్లు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డి.దయనంద్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం,జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,కౌన్సిలర్ అమనుల్లా ఖాన్,మైనార్టీ మండల అధ్యక్షుడు సలీం ఖాన్,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షౌకత్ పాషా,మాజీమార్కెట్ కమిటీ అధ్యక్షులు కడార్ల గంగ నర్సయ్య,జహీర్ అహ్మద్,మడిగేల గంగాధర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సచిన్, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం,శెట్టి శ్యామ్,సర్పంచ్ రాజు నాయక్,ఎంపిటిసి జంగిలి శంకర్,న్యాయవాది ఖాజా, నాయకులు వేంకటరాములు, ముషీర్,రషీద్, రవీందర్,మీర్జా,ఖుర్షద్, శేషాద్రి, రాచమల్ల అశోక్, బాణావత్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అయ్యప్ప మహా మండల పడిపూజ





**నస్పూర్ , డిసెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీస్టేడియం వద్ద హన్మాన్ ఆలయం వద్ద శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వాములు సామూహికంగా జిల్లా స్థాయి అయ్యప్ప స్వాముల మాహా సంగమం, మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షులు బొడ్డు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు మెడవేణ చందర్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, భక్తులు 108 మంది మహిళా మాతలు, దివ్యజ్యోతులు, మంగళహారతులతో ఆర్కే 8కాలనీ గణేశ్ మందిర్ నుంచి బయలు దేరి శ్రీరాంపూర్ పూరవీధుల్లో నగరసంకీర్తనతో అయ్యప్ప స్వాములు పేటతుల్లి నృత్యాలతో శోభయాత్ర నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తి గీతాలతో, శరణుగోష చేసుకుంటూ మంగళ వాయిద్యాలతో దేవతా మూర్తుల చిత్రపటాలతో హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. అనంతరం కేరళ తాంత్రికులు సంజీవ నంబూద్రి గురుస్వామిచే అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజ, 18 దివ్య పదునెట్టాంబడి కలుశాల పూజ, అభిషేకాలు నిర్వహించారు. 18 కళశాల పూజ 18 రకాల పూలాభిషేకాలు, నైవేద్యాలు ఏర్పాటు చేసి భక్తులను దైవ చింతనలో ముంచేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్రావు, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, నడిపెల్లి దివాకర్రావు, మాజీ జడ్పీటీసీ రాచకొండ ఆశాలత వెంకటేశ్వర్రావులు భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాధాలు ఏర్పాటు చేశారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్రావు, వనపర్తి రాజేశ్లు పాల్గొని పూజలు చేశారు. పూజ కోసం అరటిచెట్లతో నీలాద్రి, చారి గురుస్వాముల మిత్రబృందంచే నిర్మించిన తాత్కాలిక పూజా మందిరాలు భక్తులను కనువిందు చేశాయి. ఈ సందర్భంగా నంబూద్రి గురుస్వామి అయ్యప్ప దీక్షా వ్రత ప్రాచిత్యాన్ని, కేరళా తాంత్రిక పూజా విధానాన్ని వివరించి అయ్యప్ప స్వాములచే సామూహికంగా పడిపూజ చేయించారు. ధీక్ష చేపట్టిన భక్తుల్లో భక్తి, క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. దీక్ష వారి నుంచి చెడు అలవాటు, వ్యసనాలు దూరం చేసుకొంటనే దీక్షకు సార్థకత ఉంటుందన్నారు. మంచిర్యాల మార్వాడీ కాలు భజన బృదం ఆలపించిన భక్తిగీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఈ పడి పూజ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలనుండి నుంచి అయ్యప్ప భక్తులు హాజరయ్యారు.

### పాప ప్రక్షాలణకు నిప్పుల్లో నడిచిన అయ్యప్పలు...

శ్రీరాంపూర్ లో అయ్యప్ప స్వాములు, భక్తులు మహా మండల పడిపూజ కార్యక్రమంలో భాగంగా భక్తులు పాప ప్రక్షాలణకై భగభగ మెరిచే ఎర్రటి నిప్పులు (అగ్నిగుండాలు)ల్లో 2 వేల మంది అయ్యప్ప స్వాములు నడిచారు. రాత్రి ఒంటిగంట వరకు కూడా ఎంతో ఆసక్తితో అఖండ భజనా కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి షరణు ఘోష నామస్మరణతో శ్రీరాంపూర్ కాలనీ మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ సలహాదారులు తోట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశం, ఉపాధ్యక్షులు వంగ శివకుమార్, కార్యదర్శి ముల్కల్ల రవికృష్ణ, సాదుల సురేందర్, ఐలయ్య, హరీష్, శ్రావణ్, బన్నీ, సీహెచ్ లోహిత్, పుట్ట రవి, ప్రాసాద్, బొద్దున రమేశ్, చారి, రామలింగం, కుమారస్వామి, ఆర్ మధు, క్రాంతి, దాసరి నవీణ్, సీహెచ్ సదానందం, వేణు, రమేశ్, శివారెడ్డి, బొద్దిరెడ్డి సురేందర్రెడ్డి, రంజిత్, ఐలయ్య, వంగ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సింగరేణి అధికారుల క్లబ్ సభ్యుల క్రీడాపోటీలు

**నస్పూర్, డిసెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ బంగ్లా ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 28 అధికారుల క్లబ్ సభ్యులకు శనివారం టెన్నికాయిట్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జక్కం రమేష్, శ్రీరాంపూర్ జీఎం బి.సంజీవరెడ్డిలు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అధికారుల కుటుంబ సభ్యులు ఈ క్రీడా పోటీలలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించాలని ఇటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం సింగరేణి సంస్థలో ఉండడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను పక్కనపెట్టి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. అనంతరం క్రీడాకారులందరికి టీ షర్ట్ లను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధా కుమారి సంజీవరెడ్డి, అధికారుల సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, క్రీడల కన్వీనర్ డాక్టర్ రమేష్ బాబు, కో - కన్వీనర్ తిరుపతి, అన్ని ఏరియాల అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# భక్తుల కొంగుబంగారం కంకాలమ్మ కేతేశ్వరస్వామి







### -10,11 తేదీల్లో ఉత్సవాలు

### -జాతరకు ముస్తాబయిన ఆలయం

**కౌటాల డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

కౌటాల మండలకేంద్రం సమీపంలోని గుట్టపై ఉన్న కంకాలమ్మ దేవాలయం శనివారం నుంచి సోమవారం వరకు జరిగే జాతర కోసం ముస్తాబైంది. ఈ జాతర మూడురోజుల పాటు కొనసాగనుండగా ముఖ్యంగా ఈనెల 10,11 తేదీల్లో పెద్దసంఖ్యలో భక్తులు రానున్నారు. దశాబ్దాల క్రితం గుట్టపై నిర్మించిన కంకాలమ్మ గుడి శిదిలావస్థకు చేరుకోగా ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కనరయ్య, గ్రామస్థులు మందిరాన్ని పునర్నిర్మించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం చివరి ఆదివారం నిర్వహించే కంకాలమ్మ జాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా చేసారు. ఈ ఆలయంకు గొప్పచరిత్ర కలదిగా స్థానికులు పేర్కొంటున్నారు. ఈ జాతరకు గ్రామాల నుంచే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు, ఉత్తరప్రదేశ్, రుషికేష్, మహారాష్ట్రలోని పలుప్రాంతాల స్వామిజీలు రానుండడంతో సౌకర్యాల్లో లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు.

### భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం...

### - సుల్వ కనకయ్య, ఆలయ కమిటీ చైర్మన్



కంకామ్మల గుట్టపై జాతర కోసం ఏర్పాట్లు చేశాం. భక్తుల సౌకర్యార్థం తాగునీరు ఇతర సదుపాయాలను కల్పించాం. జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలి రానుండడంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాము.

సూర్య

ఆదివారం,10 డిసెంబర్ 2023

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**రామకృష్ణాపూర్, డిసెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్న 6 గ్యారంటీలలో 2 గ్యారంటీలను డిసెంబర్ 9 న యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ 77 వ జన్మదినం సందర్భంగా శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది, రేవంత్ రెడ్డి సౌరద్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రెండు గ్యారంటీలను శనివారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభిస్తున్నందున సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది, ఇందులో భాగంగా మొదటిది రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 5 లక్షల వరకు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచడం జరిగింది.



అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వెలుగు, పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో జీరో టికెట్ తో పది సంవత్సరాలు దాటిన ఆడపిల్లలు, మహిళలు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్స్ రాష్ట్రం అంతట ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత ప్రయాణాన్ని కల్పించడం జరిగింది,ఈ సందర్భంగా రామకృష్ణపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రాజీవ్ కు వద్ద ఆర్టీసీ బస్సును ఆపి డ్రైవర్ కండక్టర్ ను శాలువాతో సత్కరించి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కేకులు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, అబ్దుల్ అజీజ్, రఘునాథ్ రెడ్డి, గోపతి రాజయ్య, యాకూబ్ అలీ,మహంకాళి శ్రీనివాస్, శివ కిరణ్, ఎర్రవెల్లి రాజేష్, ఇతర నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోమారు పెద్ద మనసుతో నిరుపేద పద్మశాలి బిడ్డకు ఆర్థిక సహాయం

**ఖానాపూర్ డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

గత మూడు రోజుల క్రితం దస్తురాబాద్ గ్రామానికి చెందిన పద్మశాలి బిడ్డ ఆటో డ్రైవర్ మొగిలి సునీత దంపతుల కుమారుడైన నాగచైతన్య (16) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కోతులు తరిమిన క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు అంటుకొని, ఎడమ కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. కుమారుని రక్షించుకోవాలన్న తల్లిదండ్రుల తాపత్రయం ఎనలేనిది. ఐదు లక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో ఖర్చు అయినప్పటికీ మరో ఐదు లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేయగా, కుమారుడి పరిస్థితి విషమంగా ఉన్నందున దాతల సహాయం కోరారు. ఖానాపూర్ వాస్తవ్యులైన ఓడ్డేపల్లి కృష్ణంరాజు వెంటనే స్పందించి, నిర్మల్ పట్టణం లో వైద్య సేవలు అందుకుంటున్న నాగచైతన్యకు డాక్టర్ దేవేందర్ రెడ్డి తో కృష్ణంరాజు మాట్లాడి ఆసుపత్రిలో ఖర్చుల



భారాన్ని తగ్గింపజేశారు. నిరుపేదల ఆశాజ్యోతి కృష్ణం రాజు పెద్ద మనసుతో శనివారం ఐదువేల రూపాయలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని తన మిత్రుల ద్వారా అందజేయడం జరిగింది.

## భైంసాలో “మహాలక్ష్మి” పథకాన్ని ప్రారంభించిన మహిళా వైద్యులు

భైంసా,డిసెంబర్ 09 సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడిన “మహాలక్ష్మి” అనే పథకాన్ని భైంసా ఆర్టీసీ బస్టాండ్ లో భైంసా పట్టణంలోని ప్రముఖ మహిళా వైద్యులు డాక్టర్ దీపా జాదవ్, డాక్టర్ వనజ, డాక్టర్ పద్మావతిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ పథకం పేద, మధ్యతరగతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ రావు పాటిల్, రామ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**ఖానాపూర్ డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చిన ప్రకారంగా శనివారం రోజు రేవంత్ రెడ్డి



రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము ప్రారంభించినారు. అందులో భాగంగా ఖానాపూర్ బస్టాండ్ లో కాంగ్రెస్ నాయకులు బస్సుకు మామిడాకు తోరణాలు కట్టి, పూలదండలు వేసి, ప్రయాణికులకు స్వీట్లు పంచి “మహిళల కు ఉచిత బస్



సౌకర్యము”ను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, కార్యదర్శి షబ్బీర్ పాష, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, నాయకులు మడిగెల గంగాధర్, అమానుల్లా ఖాన్, ఎం.ఎ. వకీల్, జహీర్, ఎండి రషీద్, సలీం, శేషాద్రి, రాజేందర్, మస్కాపూర్ ఉపసర్పంచ్ సాగర్, మహిళా నాయకురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని నిరుపేదలకు చలికాలం దృష్టా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం అవతరించిందని వారు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని ఆమె పుట్టినరోజు సందర్భంగా మహాలక్ష్మి పథకం బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం మొదలు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా మద్దతు ఇచ్చారని ఆమెకు పుట్టినరోజు గిఫ్ట్ ఇచ్చినట్టు మన తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారని ఆమె ఆశయాలుకు అనుగుణంగా ఆరు గారెంటీలు పథకాలు తప్పకుండా రాష్ట్రంలో అమలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఫ్లోర్ లీడర్, బండి ప్రభాకర్ బండి రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ ,కండక్టర్ లకు ఘనంగా సన్మానం



**ఇంద్రవెల్లి సూర్య మేజర్ న్యూస్,**

సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కల్సి జన్మదిన వేడుకలను. ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన సందర్భంగా శనివారం మండలకేంద్రలో బస్సు డ్రైవర్, కండక్టర్లను మహిళా మండల అధ్యక్షురాలు సోన్ కాంబ్లె లక్ష్మి ప్రకాష్, ఆధ్వర్యంలో మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రోటేం స్పీకర్ అక్బర్ ముందు ప్రమాణ స్వీకారం బహిష్కరణ

**- భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న నలుగురు బీజేపీ ఎమ్మెల్యేలు.**

**ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుండి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,ఏలేటి మహేశ్వర్ రెడ్డి,పవార్ రామారావ్ పటేల్,పాల్వాయి హరీష్ బాబు శనివారం హైదరాబాద్ లోని నాంపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహం గురించి కిషన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.అనంతరం పాతబస్తీ చార్మినార్ వద్ద గల భాగ్యలక్ష్మి అమ్మవారినీ దర్శించుకుని పూజలు చేశారు.అక్కడి నుండి అసెంబ్లీకి బయలు దేరారు.

**ప్రమాణ స్వీకారం బహిష్కరణ.**

నూతన బిజెపిఎమ్మెల్యే లు అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అసెంబ్లీకి చేరుకొన్నారు. అసెంబ్లీ లో ప్రొటైమ్ స్పీకర్ గా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ ముందు ప్రమాణ స్వీకారం చెయ్యకుండా,బహిష్కరించారు.ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ 15 నిమిషాలు పోలీసులను పక్కకు పెడితే 100 కోట్ల హిందువులను ఊచకోత కొస్తామని విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని రాష్ట్ర అసెంబ్లీలో అత్యున్నత స్థానం కల్పించడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంఅసలు నిజరూపం బయట పడిందని అన్నారు.అసెంబ్లీ లో ఏంతో మంది సీనియర్లు ఉన్నప్పటికి ఒక వర్గం వారి ఓట్లకోసం బుజ్జగింపు రాజకీయాలు కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. హిందువుల మనోభావలతో రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రోటెమ్ స్పీకర్ ను మార్చేవరకు ప్రమాణ స్వీకారం చేసేది లేదన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## మహిళలకు,ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

**అదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్ ,**

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు.కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సాయి లింగి వృద్ధ ఆశ్రమంలో వేడుకలను జరుపుకున్నారు.అదేవిధంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్ ఆధ్వర్యంలో గుడిహత్నూర్,సిరికొండ, బోథ్, నేరడిగొండ, పార్టీ నాయకులు,కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో కూడా అవినీతి పాలన అంతమై సుస్థిర పాలన అమల్లోకి వచ్చిందని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రెండు సంక్షేమ పథకాలను అమలోకి తెచ్చారని అన్నారు.సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అదేవిధంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాలను వెంటనే అమలు చేసారని అన్నారు.మిగితా సంక్షేమ పథకాలను కూడా త్వరలోనే అమల్లోకి వస్తాయని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, సర్పంచ్ గంగారాం, ఎంపీటీసీలు రమేష్



రెడ్డి,నాయకులు పసుల చంటి ,వెంకన్న,యాదవ్, కమలాకర్,ఎస్సి సెల్ అధ్యక్షులు అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్,పిఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట మహా లక్ష్మీ పథకం అమలు

**-సోనియాగాంధీ పుట్టిన రోజున శ్రీకారం**

**-ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో సంతోషం వ్యక్తం**

**-కంది శ్రీనివాసరెడ్డి**

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ హామీలలో రెండు గ్యారంటీలను తక్షణమే అమలు చేయడం అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని ఆ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఏఐసీసీ అధినేత్రి సోనియగాంధీ పుట్టినరోజు సందర్భంగా మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి తన సతీమణి సాయిమౌనారెడ్డితో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు శాలువాలతో సత్కరించారు.ఈ హామీ అమలు పట్ల వారి అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీటవేస్తూ ఈ నిర్ణయం తీసుకుందని కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీల్లో మొదటగా రెండు గ్యారంటీ హామీలను అమలు చేస్తోందని, త్వరలోనే మిగితావి కూడా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి,



ఉద్యోగులకు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు.డబ్బులను ఆదా చేసుకుని వాటిని తమ కుటుంబ సంక్షేమం కోసం ఉపయోగించుకోవచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక అన్నీ మంచిరోజులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముడుపు దామోదర్‌రెడ్డి, ఎస్టీ సెల్ చైర్మెన్ షెడ్మకి ఆనంద్‌రావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రూపేష్‌రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మెన్ చంద్రాల రాహుల్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, కొండూరి రవి, మైనార్టీ నాయకులు రఫిక్, షకిల్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వినోద్

**బెల్లంపల్లి డిసెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగింది. ప్రమాణస్వీకారం ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీని వినోద్ కలిసి ధన్యవాదాలు తెలిపారు ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రజలకు ధన్యవాదాలు నాపై నమ్మకం ఉంచి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించినందుకు మరొక్కసారి బెల్లంపల్లి ప్రజలకు మనసారా ధన్యవాదాలు అని బెల్లంపల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని బెల్లంపల్లి ప్రజలకు మాటిస్తున్నానని వారు అన్నారు.



# సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 09,సూర్యమేజర్‌న్యూస్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ ఏరియా బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రధాన సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సుమారు 500మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండగుర్ల అన్నయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,నేతకాని మహర్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొండగోర్ల వేద ప్రకాష్ మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ కళ సహకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సందర్భంగా సోనియా గాంధీకి కానుకగా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు 4 కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళా సోదరీమణులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలలో రెండు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రొడ్డ శారద,సరోజ,గాలి శ్రీనివాస్ యాదవ్,తోట మధు,మేరుగు రామకృష్ణ యాదవ్,జాడి మహేష్,పీక లక్ష్మణ్,జాడి శంకర్,గొల్లపల్లి అశోక్,అమ్జాద్ పాషా, రొడ్డ హరీష్, భూకల రంజిత్, కొండగుర్ల శేఖర్, గడ్డం మనోజ్, శ్రీకాంత్ సిరికొండ సుస్మిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరట్టు ఉత్సవం



**నిర్మల్ టౌన్,నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట అయ్యప్ప ఆలయంలో ఆరట్టు ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను రంగురంగుల పూలతో అలంకరించిన రథంలో ప్రతిష్టించి పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. ఆలయ ధర్మకర్తలు వినోద, మురళీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టి శోభయాత్ర ప్రారంభించారు.ఇందులో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నిర్మల్ టౌన్,నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లాలో మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. మహిళలు యువతులు ఏదైనా గుర్తింపు కార్డు చూయించి బస్సులో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం

**నిర్మల్ టౌన్,నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల చేయూత పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పథకంలో పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మందమర్రి టౌన్, డిసెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

సోనియా గాంధీ 77వ పుట్టినరోజును పురస్కరించుకుని మందమర్రి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శనివారం స్థానిక పాత బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ సోనియా గాంధీ కుటుంబం త్యాగదనుల కుటుంబమని ఒక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా మనకు తెలంగాణ ఇచ్చిన గొప్ప దేవత సోనియా గాంధీ అని, ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప నాయకురాలు అని అన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు డిక్లరేషన్లు త్వరలోనే అమల్లోకి వస్తాయని, మహాలక్ష్మి పథకం ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పట్ల చాలా సంతోషకరంగా ఉందని, రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి హొదాలో చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ నూకల రమేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, గుడ్ల రమేష్, కడారి జీవన్ కుమార్, బండి సదానందం, పైడిమల్ల నర్సింగ్, ఎండి ఆఫీస్, సట్ల సంతోష్, వడ్లూరి సునీల్ కుమార్, రాయబారపు కిరణ్, ఎండి పాషా, కనకం రాజు, మహంతు అర్జున్, ఐలయ్య, నామిని ముత్తయ్య, కాసర్ల శ్రీనివాస్, వాసు, మన్కు రమేష్, ఎండి సుకూర్, ఐలయ్య, రమేష్, అంజయ్య, శ్రీనివాస్, ఉదయ్, జావిద్ ఖాన్, ఇసాక్, సది, మాంతు రవి, నర్సోజి, జలీల్, ప్రసాద్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, రాధా, స్వరూప, కళ తదితరులు పాల్గొన్నారు.





## కార్మికుల సమస్యలపై సమర శంఖాన్ని పూరిస్తున్న సిఐటియునే గెలిపించండి



**మందమర్రి టౌన్, డిసెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

కార్మిక సమస్యలపై నిరంతరం సమర శంఖాన్ని పూరిస్తూ, కార్మికులను కార్మిక సంఘాలను కలుపుకొని పోయే సీఐటీయూ లాంటి సంఘాన్ని గెలిపిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ నాయకులు అన్నారు. శనివారం కేకే ఓసీపి లో పిట్ సెక్రటరీ మేడి రాజమల్లు ఏర్పాటు చేసిన ద్వార సమావేశానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ ఏరియాలో గెలిచామని చెప్పుకొని కార్మిక సమస్యలపై మాట్లాడాల్సిన రెండు సంఘాలు మౌనం పాటించారు, మాట్లాడే స్థానం లేనప్పటికీ కార్మికుల ప్రతి సమస్య పైన నిరంతరం పోరాడుతున్న సిఐటియు సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. గెలిచాక కార్మిక సమస్యలపై యాజమాన్యంతో చర్చించకుండా క్వార్టర్ల పైరవీలు, డిప్యూటేషన్ల పైరవీలకు పరిమితమవుతూ ఏరియా సమస్యలు గాలికి వదిలేయడం జరిగిందన్నారు. ఓసి కార్మికులకు రావాల్సిన హెచ్ఆర్ఏ ఇప్పటి వరకు ఇప్పించలేని సంఘాలు రేపు గెలిస్తే ఏ విధంగా ఇప్పిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుబంధంగా ఉండే ఏ సంఘమైన తమ అనుబంధ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా యాజమాన్యానికి అనుకూలంగానే ఉంటుందని, మరిన్ని పైరవీలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పటికే అన్ని యూనియన్లు కలిసి అగ్రిమెంట్ చేసిన మారు పేర్లు మైనింగ్ సిబ్బంది ట్రేడ్స్ మెన్స్, ఈ పి ఆపరేటర్లకు సర్ఫేస్లో అదే డెసిగ్నేషన్ ఇవ్వాలన్న అగ్రిమెంట్లను అమలు చేయించడంలో గెలిచిన సంఘాలు విఫలమయ్యాయనీ అన్నారు. పోరుయాత్ర ద్వారా సిఐటియు సొంతింటి కల అలవెన్సులపై ఐటి మాఫీ గురించి చైతన్యం చేయడం వల్లనే నేడు అన్ని సంఘాలు అదే రాగం వల్లిస్తున్నాయని తెలిపారు. అందుకే ప్రతి సమస్య పైన వినతి పత్రాలు నల్లబ్యాడ్జీలతో కార్మికులను కార్మిక సంఘాలను కదిలిస్తూ చివరకు నివాస ప్రాంతాల్లో త్రాగునీరు, కార్మికుల సీఎంపిఎఫ్ వడ్డీ రేటు, డి ఏ ఇప్పించడం వంటి ఆర్థిక ప్రయోజనాలు ఇప్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహమ్మద్.అరిఫ్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ జడల.ప్రవీణ్ ఓసి కార్మికులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**నిర్మల్ టౌన్,నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ రూరల్ మండలం ముజ్గి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు శనివారం నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతిరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యను అభ్యసించే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే స్పందించిన ఆమె కొద్ది రోజుల్లోనే గ్రామం నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



సూర్య

ఆదివారం, 10 డిసెంబర్ 2023

# కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఏఐటియుసిని గెలిపించండి

## -బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ

**మందమర్రి టౌన్, డిసెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వ అనుబంధ సంఘాలను గెలిపిస్తే సింగరేణిలో ప్రశ్నించే గొంతుక ఉండదని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ అన్నారు. శనివారం మందమర్రి ఏరియా కేకే5 గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వలో గుర్తింపు సంఘం ఉన్న దాని అనుబంధ సంస్థ టిబిజికేస్ పాలనలో కార్మికులు ఎన్నో కష్టాలు పడ్డారని, యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను పని ఒత్తిడికి గురి చేసారని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టీయూసీ ఎన్నడూ కార్మికుల సమస్యలపై మాట్లాడలేదని, ఇప్పుడు గుర్తింపు సంఘానిగా అవకాశం ఇవ్వమని అడగడం విడ్డురంగా ఉందని అన్నారు. ఒకవేళ ఐఎన్టియుసి గెలిస్తే టీబీజీకేఎస్ సంఘానికంటే దారుణంగా ఉంటుందనీ అన్నారు. గతంలో గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు భూపాలపల్లిలో 2 గుంటల స్థలం అందించామని, మరో సారి గెలిపిస్తే 2.5 గుంటల స్థలంతో పాటు ఇరవై లక్షల రూపాయలను సింగరేణి యాజమాన్యంతో ఇప్పిస్తామని, అదేవిదంగా పెర్క్ పై అలవెన్స్ లు యాజమాన్యంచే చెల్లిస్తామని అన్నారు. ఈనెల 27 వ తారీకున జరుగు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ చుక్క గుర్తుకి ఓటేసి గెలిపించగలరని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్




వైస్ ప్రెసిడెంట్ భీమానదు సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజేర్ సెక్రటరీ గాండ్ల సంపత్, జెట్టి మల్లయ్య, పిట్ సెక్రటరీలు దేవసాని సాంబయ్య, శర్మ, కే సమ్మయ్య, సట్ట కొండయ్య, పోషిని వెంకటస్వామి, మేకల సంతు, వెల్ది ప్రభాకర్, కండె రాజకుమార్, జువ్వజీ శ్రీనివాస్, పంగ చంద్రశేఖర్, బిక్య రాజేందర్, గడ్డం సంతు, రమేష్, గుమ్మడి సంపత్, బుర్ర రాజయ్య, ఓఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



**మంచిర్యాల ,డిసెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల మున్సిపాలిటీ 35వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆఫ్రిన్ సుల్తానా గౌసుద్దీన్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోని ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో తాము పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక



**ఆసిఫాబాద్ ప్రతినిధి 09 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీలలో నిర్మల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థినులు వేల్పుల శ్రీవర్షిణి, ఎన్.హరిచందన లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకాగా, బెల్లంపల్లిలో ఈ నెల 6న నిర్వహించిన బేస్ బాల్ అండర్ 17 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి కడ్తల సాయి ప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, పీడి బి.తిరుపతి, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్, కమిటీ సభ్యులు అభినందించారు.

## భైంసాలో శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశిక్షణ వర్గ



**భైంసా,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో శనివారం ఒకరోజు ఉపాధ్యాయుల నిరంతర ప్రశిక్షణ వర్గ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామర్థ్యాల ఆధారంగా బోధన చేయడంతో పాటు వివిధ రకాల మెలకువలు పాటిస్తూ, కృత్యాల ఆధారంగా బోధన నిర్వహించాలని,విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు,దేశభక్తి పెంపొందించే విధంగా ఆచార్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిని సభ్యులు శ్రీధర్, కాశీనాథ్, సుదర్శన్,గోపాల్ కిషన్, సురేష్, రాజేశ్వర్, శివకుమార్, అజయ్, రాం మోహన్,గంగాధర్, పలు పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**లోకేశ్వరం, డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో శనివారం మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సు ఆర్టీసీ కండక్టర్ మరియు డ్రైవర్లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం మహాలక్ష్మి అనే పథకాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**భైంసా,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేత భోస్లే నారాయణరావు పటేల్ పిలుపు మేరకు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజల సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలులోకి రానున్నాయని ,తెలంగాణ తల్లి సోనియాగాంధీ యొక్క మాతృరుణం తీర్చుకున్న ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిందే ఆనందరావు పటేల్,ఓం ప్రకాష్ లడ్డ, శంకర్ చంద్రే, పట్టణ అధ్యక్షులు నడిమిశెట్టి భూమన్న, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజద్ షేక్, మైనారిటీ జిల్లా నాయకులు ఎంఏ లతీఫ్, భైంసా మండల అధ్యక్షులు రామేశ్వర్, ఉపాధ్యక్షులు జాదవ్ సాయినాథ్ పటేల్, కుబేర్ మండల అధ్యక్షులు రాథోడ్ జయరాం నాయక్, ముధోల్ మండల నాయకులు గంగారెడ్డి, అహ్మద్ సాబ్, అహ్మద్ ఖాన్ సాబ్, మైనార్టీ అధ్యక్షుడు మూవీస్ అహ్మద్, ఆహోద్ సార్, మఖ్సూద్, షాహిద్ భాయ్, ఖలీల్,రాంచందర్ రెడ్డి,బంక బాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాసరలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**బాసర,డిసెంబర్09,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాసర మండల మాజి సర్పంచ్ ఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో సోనియా గాంధీ పేరు మీద ప్రత్యేక పూజలు మరియు కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మహాలక్ష్మి పథకాన్ని అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం అభినందనీయమని కొనియాడారు.

